Eenadu

Dt-27/10/17



శ్రీధరన్‌కు మెట్రో ప్రాజెక్టు గురించి వివరిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

# మెట్రో ప్రారంభం ఎంతో సంతోషం

## మెట్రోమ్యాన్ శ్రీధరన్

ఈనాడు, హైదరాబాద్: మెట్రో రైలు ప్రారంభానికి సన్నద్ధం కావడం సంతోషంగా ఉందని మెట్రో మ్యాన్ డాక్టర్ ఇ.శ్రీధరన్ అన్నారు. గురువారం హైదరాబాద్ వచ్చిన ఆయన బేగంపేటలోని హైదరాబాద్ మెట్రోరైలు కార్యాలయాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులతో చర్చించారు. హైదరాబాద్ మెట్రో మొదట రెండు కారిడార్లకు మాత్రమే డీపీఆర్ సిద్ధం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మూడో కారిడార్ చేరిక, పాత రెండు కారిడార్లలో మార్పులు చేర్పులపై మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ఈ సందర్భంగా శ్రీధరన్‌కు వివరించారు.